# CLCI BIBLE COLLEGE

Christianpet - NIDUBROLU

## నికేయ విశ్వాస ప్రమాణము (Nicene Creed)

**మొదటి అంశము:- తండ్రియైన దేవుడు**

"భూమ్యాకాశములను దృశ్యాదృశ్యమగు సమస్తమును సృజించిన సర్వశక్తిగల తండ్రియైన ఏకదేవుని నేను నమ్ముచున్నాను."

**రెండవ అంశము:- కుమారుడైన క్రీస్తు**

"ఆయన ఏక కుమారుడును అద్వితీయుడునగు, ప్రభువునైన యేసుక్రీస్తును నమ్ముచున్నాను. ఈయన జగములన్నిటికి ముందు తండ్రినుండి కలిగినవాడును దేవుడునుండి దేవుడును, వెలుగునుండి వెలుగును, నిజమైన దేవునినుండి నిజమైన దేవుడును, సృజింపబడక జన్మించినవాడును, తండ్రితో ఏకత్వము గలవాడును, సమస్తమును కలుగజేసినవాడునై యున్నాడు. ఈయన మానవులమగు మనకొరకును మన రక్షణ కొరకును పరలోకమునుండి దిగి కన్యయగు మరియకు పరిశుద్ధాత్మ వలన గర్భమున అవతరించి పుట్టి మనుష్యుడాయెననియు, పొంతిపిలాతు అధికారము క్రింద మనకొరకు శిలువ వేయబడి, శ్రమనొంది చనిపోయి, సమాధిచేయబడెననియు, లేఖనముల ప్రకారము మూడవదినమున తిరిగిలేచి పరలోకమునకెక్కి, తండ్రియగు దేవుని కుడి చేతివైపు కూర్చుండి యున్నాడనియు సజీవులకును మృతులకును తీర్పు చేయుటకు తిరిగి వచ్చుననియు, ఆయన రాజ్యమునకు అంతము లేదనియు నమ్ముచున్నాను."

**మూడవ అంశము:- పరిశుద్ధాత్మ**

"తండ్రినుండియు, కుమారునినుండియు బయలు వెడలుచు, తండ్రితోను, కుమారునితోను ఏకముగా ఆరాధింపబడుచు, మహిమపరచబడుచు, ప్రవక్తలద్వార మాట్లాడినవాడును, జీవమునకు దాతయు ప్రభువునగు పరిశుద్ధాత్మను నమ్ముచున్నాను, మరియు పరిశుద్ధ క్రైస్తవ అపోస్తలుల సంఘమును నమ్ముచున్నాను. పాపపరిహారమునకైన ఒకే బాప్తిస్మమును ఒప్పుకొనుచు మృతుల పునరుద్ధానము కొరకును, రాబోవు లోక సంబంధమగు బ్రతుకు కొరకును నిరీక్షించుచున్నాను.

ఆమెన్"